అమ్మకము

ఆయిల్ యెక్సుపెల్లర్సు "క్రిప్"

ప్లాంటర్లు ట్రేడ్ మంచి పనితనము గలిగి తగ్గింపుధరలలో అమ్మబడును. ఎం.ఎ.ఎస్. అండ్ కంపెనీవారిచే తయారుచేయబడినది.

సోల్ ఏజంట్లు:
M/s. Bhagwandas Rajkumar & Co.,
Lakshmi Nivas. Ramgali No. 4,
Brandreth Road, Lahore.

గాంధీ జోస్యులు

భవిష్యత్తు గురించి 5 ప్రశ్నలకు బదులు రు. 1-0-0 వి. పి. ఖర్చు 0-5-0. జయవశీకరణ అదృష్ట యంత్రం. రు. 3. జాతకవశము. లేక జాబు ద్రాయుకాలం వృత్తి తెలుపవలెను.
హనుమాన్ ఆశ్రమం, తిరుత్తణి. M. S. M.

DEAFNESS

Partial or total—complicated with head noises and other troubles—how, long and what causes, cured radically and permanently in four weeks by our safe, suret world-wide reputed and tested Herbal home-treatment, Guaranteed cent percent success. Particulars on request.
KAMALA WORKS (A.P.) Panchpota, Bengal.

కోళ్లరోగ నివారిణి

కోళ్లకునుకు, రోగమునకు దివ్యమైన మందు. మరియు, కోళ్లకుగలుగు సమస్తరోగములను పరిహరించును. 250మాత్రలుగల సీసా వెల రు 1/4 పేకింగు, పోస్టేజి వేరు. వలయువారు వివరములకు మాకు వ్రాయుడు: కోళ్ల పెంపకశాల, ఆలూరు, బెల్లారిజిల్లా.

లక్కోటా ప్రశ్నలు

5 ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి నీళ్లుపేసి పంపిన దేవీమహిమచే ఫలితములు వ్రాసి మీనీళ్ల కవరుసహా పంపుటకు రు 2/- సంకత్సరఫలితం నెలలవారీ రు 3/-.
పండిత నేమాని సోమేశం శర్మ, కాకినాడ.

ఆటోమాటిక్ పిస్టల్ (ఆత్మరక్షణకు)



ఒకసారి ఆరు గుండ్లను పేల్చును. కొంగలు, క్రూరమృగములు దారి నుండి తప్పించుకొనవచ్చును. లైసెన్సు అవసరంలేదు. గుండ్లతో బరీదు 8 లు. మందిరకము రు 12/- పోస్టేజి ప్యాకింగు రు. 1/4/-. ప్రతి ఆర్డరుతోను ఒక బొమ్మ చేతి గడియారం ఉచితం. బాబులు యింగ్లీషులో వ్రాయుడు.
CALCUTTA WATCH CO. (Sec 396)
Post Box No. 12203, Calcutta.

ఒక అద్భుత సృష్టి
మాజిక్ ఉంగరం

ఈ ఉంగరం మాజిక్, మెస్మరిజం శక్తివల్ల తయారించింది. దీనినుంచుకున్నవారెవరుగాని ఎంత దుస్సాధ్యమయిన అభీష్టాన్నయినా సాధించగలరు. ఇది మిత్రు అపాయంనుంచి గాని, అనారోగ్యంనుంచి గాని కాపాడును. దుష్టగ్రహదోషం తగలదు. ఈ ఉంగరం ధరించినవారికి: పురుషుడుగాని, స్త్రీగాని ఎంతటిగర్విష్టులుగాని, కఠినహృదయులుగాని మిక్కిలి వశీయులై యుంటారు. అంతే కాదు, విరిపరోక్షం వారికి దుర్భరంగా ఉంటుంది. మీరు ప్రణయంలో, వ్యవహారంలో, నౌకరీలో విజయంపొంది కావలసినంత డబ్బు చేస్తారు. కొద్దిలో చెప్పాలంటే ఇది మీకు అంగరక్ష. ఒకమారు ఉపయోగించి తొలిరాత్రే ఫలితాలను చూడండి.
ధర రు. 2-4-0, పోస్టేజి అ. 12 (అన్యభాషలు జైనమొదలు ధర హాపసు).
Prof. J. P. GUPTA,
7(2-102) Beat No. 39'5, LAHORE



ఈశ్వర్సు "గనోక్వెల్"
అన్నిసైగలనుఅద్భుతముగతగ్గించును
(అన్నిమందులపొవులలో)
ఈశ్వరఫార్మసీ, రాజమండ్రి

పూర్ణయాత్రా ప్రయత్నాలు ప్రయత్నం పుణ్యక్షేత్రాలచుట్టూ ప్రదక్షిణంచేసి వచ్చేందుకు బుసలు కొడుతూ బయలుదేరింది. యాత్రికులతో పెట్టెలన్నీ కిటకిటలాడిపోతున్నాయ్. ఒకటే రణగుణ ధ్వని. ఎక్కడలేని కబుర్లూ అక్కడే.

ఆవిడమాత్రం కిటికీదగ్గరగా కూచుని ఎవరితోనూ మాట్లాడకుండా ఎవరిమాటా వినిపించుకోకుండా రుద్రాక్షల తావళం, తిప్పుకూ రామనామజపం చేసుకుంటున్నది. ఆ పెట్టెలోనే ఇంకోమూల కూచొని చెంతతో కళ్లు తుడుచుకుంటూన్న మనిషి ఆమె కంట పడింది. అవునా? కాదా? అని తేరిపారజూచింది. అవును, కాకపోవటమేమిటి? అవే కవళికలు, అంతా అదే పోలిక. ఒక్కసారిగా పట్టలేని ఆతంతో పెట్టెలో రకరకాల జనాలున్నారన్న సంగతిమరిచిపోయి "కామేశ్వరీ, ఓ కామేశ్వరీ!" అని కేక పెట్టింది. ఆమె మనస్సులో పదిహేను ఏళ్లకిందటి సంగతులన్నీ ఒక్కసారి గంతులు వేయసాగినయ్. అప్పుడు కామేశ్వరి భర్తకి తమ ఊళ్లోనే ఉద్యోగం. తమ ఇంట్లోనే అద్దెకి ఉంటూవుండేవారు. కామేశ్వరి భర్త తనని అక్కా అని పిలిచేవాడు. తనూ ఆయన్న తమ్ముడూ అనేది. తోడబుట్టిన తమ్ముడు లేకపోయిన కొరత ఆమె కెప్పుడూ కనపడలేదు. ఈ అక్కా తమ్ముళ్ల చుట్టరికంవల్ల ఆ రెండు కుటుంబాలకూ గొప్ప అనుబంధం ఏర్పడింది. ఇల్లూ వుండగా తమ్ముడికి ఆ వూరినుంచి బదిలీ అయి వెళ్లిపోవటం, ఆ తరవాత వాళ్ల సంగతే తెలియకపోవటం, ఎల్లాగైనా అంతు కనుక్కొని ఈ యాత్రల్లో తమ్ముడిని చూసిరావాలని తాను అనుకోవటం.

"కామేశ్వరీ" అన్న పిలుపు విని ఆ మూల కూర్చుని కళ్ల నీళ్లు కారుస్తున్న మనిషి ఉలికిపడింది. తనని అంత ఆప్యాయంగా పిలిచే దెవరు? ఎన్నాళ్లయిందో ఆ పిలుపు విని? ఆ పిలుపు గడచిన కాలంలోంచి మళ్లీ వినబడుతున్నట్లనిపిస్తోంది. వారు స్వర్గానికి పోయినాక తనని ఆపేరుతో పిలిచినవాళ్లెవరు? పేరు పెట్టి పిలుస్తారని వారిని అందరూ పరిహాసం చేసేవారు. చేసినా ఆపేరుతోనే పిలిచేవారు. తను అందరికీ కామమ్మ అయి ఎన్నాళ్లో అయిపోతే ఇప్పుడు తనని కామేశ్వరీ అని పిలిచిందెవరో? విస్తుపోయి పెట్టెనాలుగుమూలలా కలియజూచింది. పిలుపువచ్చిన మూలకి చూపు పోనిచ్చి అక్కడకూర్చొని జపమాల తిప్పుతున్న మనిషికేసిచూచి అమాంతంగా "వొదినా" అని అరిచింది. తమరిద్దరూ. తప్ప ఆపెట్టెలో ఇంకెవ్వరూ లేనట్లు "నేనే పిలిచింది, కామేశ్వరీ, ఇల్లారా, ఇక్కడ చోటున్నది, కలిసికూచుందాం" అని ఆమె బదులు చెప్పింది. వెంటనే కామమ్మగారు మాటాముల్లే చేతిపుచ్చుకుని గబగబావచ్చి పక్కన కూచొని "వొదినే, ఇంటినుంచేనా రావటం? అంతా కులాసా? ఎన్నేళ్లయిందమ్మా నిన్నుచూసి? రైలు ఎక్కిన దగ్గరనుంచీ ఆమూలనే చతికిలపడ్డానుగాని నువ్వు పిలిచేదాకా నిన్ను చూడనేలేదు, వొదినా, పోయినసళ్లు పూర్తిగా పోయినా బాగుండిపోయేది" అన్నది.

వొదినెగారికి మరదల్ని చూడగానే కళ్లనిండా నీళ్లు గిర్రునతిరిగినయ్. "అయ్యో కామేశ్వరీ, . నీకిపాడుఅవస్థ ఎప్పుడు వచ్చిపడిందే తల్లీ? పసుపూ కుంకుమతో పార్వతీదేవిలాగా చూసినకళ్లతోనే ఈ పాపిష్టి రూపంలో నిన్ను చూస్తుంటే నుండె నీరైపోతోంది. దూరాభారం, మీకబుర్లే తెలియవాయె. ఇంకా యాత్రల్లోదిగి మాతమ్ముడు ఎక్కడున్నాడో గాలించి చూచి పోదామని అఘోరిస్తున్నాను. అయ్యో, ఈపాడు ఘటానికి అంత అదృష్టం కూడానా? కామేశ్వరీ నిన్ను చూస్తుంటే నాకడుపు తరుక్కుపోతోందే..."

"ఏం చేస్తాం వొదినే, నెత్తినపడ్డప్పుడు అనభవించక తప్పకుందా? ఏడ్చి ఏడ్చి చివరికి మనమే ఊరుకుంటాం. నీ నడి వయసులోనే మా అన్నయ్య పోవటం, నీ కీరాత బ్రహ్మరాయటం, తలుచుకుంటే పిచ్చెక్కినట్లు ఉంటుంది. ముత్తయిదువుగా నువ్వు వీధిని నడుస్తుంటే అందరికీ నీ పాదాలకి దణ్ణం పెట్టాలనిపించేది కాదూ?"

"ఆ మాట లెందుకే యిప్పుడు? నా కాలమంతా నెళ్లిపోయిందిగా. నిన్నటలుచుకుంటేనే ఇదిగావుంది. ఇంతే నిబ్బరం ఎల్లా తెచ్చుకున్నావా అని చిత్రం వేస్తోంది?"

"వొదినా, దుఃఖించగా దుఃఖించగా చివరికి దేవుడే గుండెని రాయిచేసేస్తాడు. మా అన్నయ్య పోయాక నువ్వు ఎన్ని ఏళ్లు నూర్యరశ్మి మాడకుండా కుమిలిపోయావు? చివరికి నువ్వే దుఃఖాన్ని దిగమింగుకుని లోకంలో తలఎత్తుకుని తిరగటం లేదూ?"

"అవునమ్మా అవును. ఏ దెబ్బ తాకినప్పుడు ఆ దెబ్బనుంచి తట్టుకోలేక, అబ్బో అని ఏడుస్తాం. చివరికి మొండి ఘటాలు అన్నిటినీ దిగమింగుకుని, అందరికీ లోకువై భారమై, ఎంగడూ కొరగాకుండా మొండిబతుకు బతుకుతాం. ఎంతవయ లేదో బ్రహ్మకి, నా లాటి

కథ

పూర్ణయాత్ర

'అమరేంద్ర'

దిక్కుమాలిన దానినే ఇంకా నాలుగు కాలాలపాటు బతికించి ఏడిపిస్తాడు?"

"అదేమిటి వొదినా అల్లాగంటావు? అయినదేదో అయింది, దానికి అడుపని లాభ మేముంది? నీ ఇల్లూ, నీ వాకిలీ, బిడ్డా పాపా పాడి పంటా, నిరీసంపదా ఇన్నీ సలక్షణంగా వుంటే నువ్విల్లా విచారించటం నాకేం బాగాలేదు. నువ్వు నాలుగు కాలాలపాటు వుండి నీ పిల్లల్ని చల్లగా చూసుకుంటూ వుండటం కంటే ఇంకేం కావాలి చెప్పు?"

"నిజమే. అంతా బాగానేవుంది. నామాట కేమొచ్చింది గాని, మా తమ్ముడికేం జబ్బుచేసింది? వాడిని చూసే గీత లేకపోయినా వినసైనా వింటాను."

"ఏముంది వొదినా, ఏదో నిమిత్తం. చిన్నప్పటినుంచీ తోడిన ఉబ్బసపేళ్ళయలోకి దింపి కొంప ముంచింది. ఆ రాత్రి ఎల్లా తెల్లవారిందో భగవంతుడి కెరుక. ఎంత యాతన పడ్డా రనుకున్నావ్వొదినా? పగవాడికైనా వద్దు. అందరం భళ్లున తెల్లవార్నాం. ఏముంది తెల్లవారేసరికి అంతా అయేపోయింది. జరిగి పదేళ్లయినా ఆవన్నీ ఇప్పుడున్నట్లు కళ్లలో మెదులుతున్నయ్. మన దేశం వదిలినాక బదిలీలతో దక్షిణదేశమంతా తిరిగాం. చివరికి వారికి కంచిలో రాసిపెట్టివుంది..."

"ఎంత అదృష్టమే కామేశ్వరీ! కంచి కామాక్షమ్మ కళ్లముందు ప్రాణాలు విడిచాడుటే మా తండ్రి! ఏజన్మలోనో ఇంత పుణ్యం చేసుకున్నాడు."

"అవును వొదినే, దేనికైనా పెట్టి పుట్టాలిగాని, మనచేతుల్లో ఏమున్నది"?

"ఎంత చక్కటిమాట చెప్పావే కామేశ్వరీ!"

"అన్నట్లు వొదినా, ఇప్పుడు శకుంతల కన్నోయేడు? అత్తయ్యా అంటూ చుట్టుకుని తిరిగేది. ఎప్పుడూ అదేకళ్లల్లో మెదులుతుంది. ఏవూరిచ్చారు దాన్ని? ఏమైనా పిల్లలా?

"ఇంకా పాతికనిండలేదు, ఒకకొడుకూ ఒక కూతురూ. ఆ మొనుడొక కొరివి. ఉద్యోగం సద్యోగం లేదు. సెలసెలా దాన్నీ నన్నూ వేపుకు తింటున్నాడు"

"ఎంతలో వస్తయ్ రోజులు? అప్పుడే శకుంతల పిల్లలతల్లి కావటమూ, కష్టాలు పడటమూనా? ఇప్పటికీ అది నాకు ఆకేళ్ల పిల్లగానే వుందనిపిస్తుంది వదినా. కణుం పరికిణీ కట్టుకుని చేతులకి గోరింటాకుపెట్టుకుని, అత్తయ్యా జడవెయ్యవూ అని నా దగ్గరి కొచ్చేది. అదిరాగానే వారు నవ్వుతూ "వచ్చావా కోడలా" అనేవారు. "ఏమిటి మామయ్యా ఫో" అనేది అది. "ఇప్పుడున్నట్లుంటుంది నాకు"

"అవునమ్మా అవును. మీరు మనవైపులనుంచి బదిలీఅయి వెళ్లిపోయాకకూడా ఎన్నాళ్ళదాకానో మిమ్మల్ని తలచుకొనేది. దానికి పెళ్లియీడువచ్చినా అన్నగార్లు మనసుకి పట్టించుకోలేదు. నేనే ఈసంబంధం వెదికి చేశామ్మా, నాచేతులు చెట్లయిపోతే, చివరిదాకా మీ చిన్నవాడికివ్వాలనే నా మనసులో ఆరాటం. కాని బదిలీఅయి వెళ్లినాక మీ జాడ అయినా తెలియకపోయింది. కాలం ముంచుకు వస్తోందని తొందరపడి దానిమెడకి గుదిబండ తగిలించాను. అవును గాని కామేశ్వరీ, నాపెద్ద మేనల్లుడి కెందరు పిల్లలే? అమ్మాయి కాపరానికి వెళ్లిందా? చిన్నవాడి కేమైనా నౌకరీ దొరికిందా?"

"పెద్దవాడి కిద్దరు కొడుకులు, ఇద్దరు కూతుళ్లు. నలుగురూ మామ్మమామ్మ అని నన్ను క్షణం విడవరు వొదినా. ఇల్లు బయలుదేరిన దగ్గర్నుంచీ మనసంతా వాళ్ల మీదనే వుంది. అందులో చిన్నది నేను కలిపి పెడితేగాని ముద్ద నోటపెట్టదు. చిన్న మనసుడు నేను జోలపాడి నిద్దరూపితేగాని కన్నుమూయదు. పాపం ఏం గోలచేస్తున్నారో, తల్లిని ఎంత వేధిస్తున్నారో. వొదినా, కోడలికి పేరుకితగ్గట్లే సీతమ్మ వారి కున్నంత ఓర్పు. పిల్లల్ని ఎప్పుడూ విసుక్కోదు. అమ్మాయి కాపరానికివెళ్లి ఏడాది దాటింది. అత్తగారు మహమంచి ఇల్లాలు. ఆపిల్లలు లేకపోవటమువల్ల దానికి అదే పుట్టిల్లు యిపోయింది. అతనూ చాలా సత్యకొలం మనిషి. ఎంతో నిదానస్తుడు. మా చిన్నవాడూ తనపొట్ట తను పోసుకుంటున్నాడు. కోడలు ఈ మధ్యనే కాపరానికి వచ్చింది. కొత్తకాపురమని అన్నీ సరిదిద్ది బయలుదేరాను. ఇద్దరూ నన్ను వెళ్లవద్దని కాళ్లకడ్డం పడ్డారు. చిన్నవాడు తండ్రిమాదిరే జాలిగుండె. పాపం కళ్లనీళ్లు పెట్టుకున్నాడు. కాని త్రివేణిలో స్నానం చెయ్యాలని మొండిపట్టు పట్టివచ్చాను.

కాని చెప్పావుకావువొదినా, ఎందరు మనవళ్లుంటే ఎత్తావు? మనవంటలు బాగున్నాయ్యా ఈమేడు? మా అల్లుర్లకి గుర్తున్నానా? ఎవ్వడైనా మమ్మల్ని తలుచుకుంటారా;"

"వాళ్ల కొకళ్లు గుర్తుండేట్లున్నారే? ఎందుకులే, చెప్పకుంటే నాకే వెలితిగా వుంటుంది. వాళ్లభార్యలూ, వాళ్ల అత్తవారి నైపుణ్యాల్లు తప్ప ఇంకో లోకమే లేదు. కన్నతల్లి వాళ్లకి పరమశత్రువైపోయింది. నేను బతికివుండటమే వాళ్లకి బరువైపోయింది..."

"అదేమిటి వొదినా, నువ్వంటే పిల్లలు ప్రాణంవిడిచేవాళ్లుగదా? నువ్వు కాసేపు పెత్తనాలకి వెళ్తే అంతా తలకాసైపు నుంచీ మా అమ్మవుందా అని పరిగెత్తుకొచ్చేవాళ్లుకదా?"

"నేనేం చెప్పేది కామేశ్వరీ? ఆఇంట్లో నేను గడ్డిపరకసైపోయాను. పనిచేసేవాళ్ల దగ్గరనుంచీ చెవులకి తాటాకులు కట్టారు. పోనీ, నాకాలం తీరిపోయింది. నాకింకేం కావాలి, ఎల్లాగో అణిగిపడివుందామంటే కోడళ్లు నూటిపోటి మాటలతో పొడిచి చంపుతారు. ఛాసంగతి నీకు తెలుసుగా. మరేదైనా సహిస్తానుగాని మాటమాత్రం పడను. మాటకిమాట పెట్టేదేనిజం"

"అయితే వొదినా, నిన్ను మాటలంటుంటే నీ పిల్లలు ఊరుకుంటున్నారా? భార్యలని అదుపుల్లో పెట్టరా?"

"మొత్తుకున్నట్లేవుంది. రామాయణమంతా విని మళ్లీ అడుగుతావేం? వాళ్లకి నేను చిల్లిగవ్వకి కాసుండా పోయాను. ఎప్పుడైనా కల్పించుకుంటే నన్ను ఊరుకోమని నానారుకట్టటమేగాని భార్యలమీద ఈగవాలనిచ్చేవారు కారు."

"వొదినా మరి! అన్నదమ్ములు వేరుపడ్డారా? కలిసేవున్నారా?"

"పంచుకున్నారమ్మా, అప్పుడే అయిదేళ్లయింది. దాంతోటే వచ్చిపడింది, ఈ ముణక అంతా. నువ్వు న్యాయం చెప్పవే కామేశ్వరీ. ఈ తీరు వాళ్లని నమ్ముకుని చేతులో కానీలేకుండా అంతా వాళ్లకి అప్పగిస్తే ఆకపిల్ల గలదాన్ని నేనేమైపోతాను? పంచుకునే వేళకి వచ్చింది వాళ్లకి ఎక్కడలేని ఆవేశం. అమ్మా, నీకు అరికాలు నేలమోపనవసరంలేకుండా జరుపుతామన్నారు. 'నాయనా నాభారం మీకువద్దు, నాకు మీ ఉపచారమూవద్దు నాపేర నాలుగెకరాలు రాసి నాతోపల నన్నుపోనివ్వండి.' అన్నాను. ఆమాట వాళ్లకి విషమయిపోయింది. పట్టుపట్టటంవల్ల పొలం నాపేర పెట్టారేగాని నాతో కొడుకులంతా మాట్లాడటం మానివేశారు. పోనీ నాయిల్లో నేనుండటం తప్పా అనుకునివుంటే కోడళ్లు అడుగడుగునా ఆవిడకేం మహారాజు" అని దెప్పిపొడిచారు. ఒక్కతోబుట్టువుగదా అని వెళ్లి తమరు తీసుకరావటం పోయింది. అదివస్తే నాతోపాటు దాన్ని నానామాటలూ అన్నారు. చిన్నదైనా శకుంతల బుద్ధికి పెద్దది. అమ్మా నాతోరా మాయింట్లో వుండు అన్నది. తల్లీ ఆయింట్లో నీకే అంతంత మాత్రంగావుంటే నేనుగూడానా అన్నాను. దాన్ని వొప్పించి యాత్రలైనా చేసుకుందామని బయలుదేరాను. అందరికీ బరువైనా దేవుడికి భారంకానుగదా అని బయలుదేరాను. రెండేళ్లపాటు తిరిగి తిరిగి నాలుగురోజులు ఇంటిపట్టున ఉందామని వెళ్తే కొడుకులూ కోడళ్లూ ఒక్కవరసన నామనస్సుని కష్టపెట్టారు. నా నాలుగెకరాలమీదఆదాయంనాచేతికందకుండా చెయ్యాలని గర్భవాసానపుట్టిన కొడుకులే ఎంతప్రయత్నంచేశారనుకున్నావ్? కావాలని రొంపిలోదిగడమెందుకని మళ్ళీ యాత్రలకి బయలుదేరాను. ఇక యింటికి తిరిగి రావాలనే లేదు. శకుంతల అఘోరిస్తుందని చూస్తున్నాను గాని—

దుఃఖమూ, కోపమూ మాటలకడ్డు పడినయ్. బిడ్డలవల్ల పరాభవంపొందిన ఆతల్లి గుండెలో ధర్గున రగిలేమంట ఆమె జేవురించిన ముఖంలోనూ చెమ్మగిల్లిన కళ్లలోనూ కొట్టవచ్చినట్లు కనబడుతోంది. వొదినెగారి మాటలన్నీ విని ఆమెముఖం కేసి చూస్తుంటే కామమ్మగారి మనస్సు కలుక్కుమంటున్నది. ఇవంతా నిజమేనా? ఇలువంటి బిడ్డలు న్నారా అని ఆమెకి అనుమానం కలుగుతోంది. అందరి బిడ్డలూ తన బిడ్డలవంటి వాళ్లే ననుకుంటోంది. ఇంతవరకూ అందరూ తన బిడ్డలలాగే అమ్మను నెత్తినపెట్టుకొని పూజిస్తారనుకుంటోంది. ఇంతలో సోమమ్మగారు ఆవేశంలో అందుకున్నది. "ఏమిటోనే కామేశ్వరీ, గర్భవాసం అని పడిచస్తాం కాని, అంతకంటే అజ్ఞానం మరొకటి లేదనిపిస్తుంది. అష్టకష్టాలుపడి పెంచిన పిల్లలకే చివరికి మనం పరమశత్రువులమైపోతే యింకెందుకు చెప్పు బతకటం? నామటుకు నాకు మీ అన్నగారి చితిలోనే దూకి నేనూ మసి అయిపోయివుంటే యెంతో బాగుండేదనిపిస్తోంది. ఏమంటావు?"

"నేనే మీ ఇప్పు తీసుకుండావున్నాను వొదినా, నాకేమీ తోచటంలేదు. నాకు మాత్రం నాకిల్లల్ని నాలుగు కాలాలపాటు చల్లగా చూసుకుంటూ బతికివుండాలని వుంది. వాళ్లు సవ్వగా వుండటంకంటే మరేం కావాలి?"

"బాగానేవుంది నువ్వు చెప్పింది. నిజమే. కాని మన పిల్లలేమనని దూరంగా తరుముకుంటే వాళ్లనే పట్టుకు పాకులాడమంటావా? అంతకంటె జన్మకి వేరే మోక్షమే లేదంటావా? ఛీఛీ అని మనని చీదరించుకుంటున్న ఇంట్లోనే ఇహమూ పరమూ ఉందంటావా?"

కామమ్మగారికి తర్కమేమీ తలకెక్కటంలేదు. ఇహమూ పరమూ అనేవి వేరు వేరని ఆమె ఎప్పుడూ అనుకోలేదు. ఆమె పురాణాలు వినలేదు, తీర్థాలలో మణగమూలేదు. ఆమెకు తెలిసినదల్లా ఇల్లూ వాకిలీ, పిల్లలూ, పిల్లల పిల్లలూ. వీటిని దాటి పోలేదు ఆమె మనస్సు. వీటి చుట్టూ పెనవేసుకు పోయింది. అందువల్ల వొదినగారి ప్రశ్నకి మారు పలకలేదు. రైలుపెట్టెలో దీపాలుపెలిగినయ్. చుట్టూ మసక చీకటి. అది పెద్దకొడుకు ఇంటికి తిరిగి వచ్చేవేళ. నాన్న వచ్చారంటూ తన చుట్టూ కూచొని కథలు విన పిల్లలంతా తండ్రి దగ్గరికి పరుగుతీసేవేళ. ఇంకొంచెం సేపటికి చిన్నమనమరాలు అన్నం పెట్టమని తనని గుంజుకుపోతుంది. మామ్మ నిద్రవస్తోంది అని జోగుతూ చిన్నమనమడు ఒళ్లో తలవాల్చి నిద్రపోతాడు. అన్నీ తలచుకుంటూ చెమ్మగల్లుతున్న కళ్లతో మెదలకుండా కూర్చున్నది. కొడుకులని తలచుకొని రగిలిపోతున్న సోమమ్మగారికి శకుంతలా, పిల్లలూ తలపుకువచ్చి జాలితోకరిగిపోతున్నది. ఆ భర్తతో శకుంతల ఎల్లకాలం పెళ్లి దిక్తుందో? అంత చిన్న వయస్సులోనే మనస్సు ఎంత క్షోభపడుతున్నదో?

కొన్నాళ్లకి చిన్నచిన్న యాత్రలు ముగించుకొని సోమమ్మగారూ కామమ్మగారూ ప్రయాగచేరుకున్నారు. త్రివేణిలో స్నానం చేసిన దగ్గరనుంచీ కామమ్మగారి మనసు ఇంటివేపుకి పరిగెత్తుతోంది. అప్పటికే ఆవిడ కొడుకులూ కూతురూ, కోడళ్లూ త్వరగా ఇంటికి రమ్మని ఎన్నో ఉత్తరాలు రాశారు. త్రివేణిలో స్నానం చెయ్యాలనే కోరికతో ఇన్నాళ్లూ ఇంటిని విడిచి ఉండగలిగింది. స్నానం చేసిన దగ్గరనుంచీ "వొదినా ఇకనే యింటికి పోతాను" అనటం మొదలు పెట్టింది. "వెళ్లమ్మా వెళ్లు. వచ్చిన దగ్గరనుంచీ ఇల్లూ ఇల్లూ అని కలవరింతే. ఇంత ఇల్లూ నారాయణమ్మని యాత్ర లేం చేస్తావు. వెళ్లు నాకూ నెమ్మది, నీకూ నెమ్మది" అన్నది. కామమ్మగారు వొదినెగారి మాటలు విని నవ్వుతూ "వొదినా నేను నిజంగా ఇల్లూ నారాయణమ్మనే! నాకు ఇంట్లోనే నారాయణుడు కనబడ్డాడు. అయితే వొదినా, నామాట కొంచెం వింటావూ?"

"ఏమిటో చెప్పు కామేశ్వరీ"

"వొదినా, నాతో మా యింటికి రావూ? నీమేనల్లుళ్లు నిన్ను పువ్వులో పెట్టి పూజిస్తారు. నీకు దయవచ్చిన నాన్నాళ్లు వుందువుగాని, ఏం, మాట్లాడవేం, ఏమంటావు?

"ఇంకోవిధంగా అనుకోబోకు కామేశ్వరీ, యింత ఆప్యాయంగా రమ్మని నన్నెవరు పిలుస్తారమ్మా? కాని ఈసారి కాశీలో ఆగను. బ్రహ్మకపాలందాకా వెళ్లిగాని వెనక్కి తిరగను."

"దేనికి వొదినే? ఇక్కడలేని పుణ్యం అక్కడేం దొరుకుతుంది? నామాట కొంచెం వినుము. నా ఈ ఒక్కకోరికా కాదనకు. "మాతల్లివిగదూ, నువ్వంత పట్టుపట్టకు. నన్ను వెళ్లనీ"

"పోనీలే. నీదయలేకపోతే ఏంచేస్తాం. అయినా మావీదయింటికి మీరెందుకొస్తారు? మాకూభాగ్యముంటే శకుంతలే మాఇంటి కొచ్చేదికాదా?"

"అల్లాగనబోకుకామేశ్వరీ! జెళవడబ్బు. నేను డబ్బుని పాటించేదాన్ని కాదు. మీరెక్కడవున్నదీ తెలిస్తే రెక్కలుకట్టుకునివచ్చి శకుంతలని మీయింట్లో దింపేదాన్ని. నువ్విలాగనుకుంటే నేనేం చెయ్యను. నన్నుపోనీ. ఈసారి బ్రహ్మకపాలం చూసి తీరాలి."

"పోనీ తిరిగి వచ్చేటప్పుడయినా మా ఊళ్లోదినుతాననిమాట ఇస్తావా? వొదినా?"

"మాట ఇస్తానుకాని మళ్లీ తిరిగివస్తానా అనేది అనుమానం."

"అదేమిటి వొదినా అల్లా గంటావు?"

"కామేశ్వరీ! బ్రహ్మ కపాలంలోనే నాకు కపాలమోక్షం. ఇక తిరిగిరాను. ఇదే చివరిసారి నిన్నుచూడటం. వెళ్లమ్మా ఇంటికివెళ్లు. అందరినీ అడిగానని చెప్పు. శకుంతలని కాస్త ఒకకంట కనిపెట్టివుండవమ్మా. అదొక్కటే నాకోరిక."

ఇంతలో కామమ్మగారికి తంతివచ్చింది. చిన్నమనమరాలు వాలా బెంగపడిందనీ, వెంటనే బయలుదేరి రావలసిందనీ అదే సమయానికి సోమమ్మగారి కొడుకుల దగ్గరనుంచి జాబువచ్చింది. "నువ్వు బ్రహ్మకపాలమే వెళ్తావో, గంగలోనే మునుగుతావో మా కెందుకు? నీ నాలుగెకరాలలోనూ వచ్చే వైకానికి మించి దమ్మిడీకూడా పంపటానికి వీల్లేదు అని.

TIMES HAVE CHANGED!
TIME-KEEPERS IN

రోజులు మారినవి.

ఆశ్చర్యముగా కనబడినప్పటికి, ఈ గిన్నె 3000 సంవత్సరాల క్రింద సైంకీపరుగా వుపయోగిపబడేది. అడుగున చిల్లిలోనుండి. నీరు కారుచున్నప్పుడు. గిన్నె లోపలభాగములో మార్కు చేసిన గీతలకు నీళ్ల మట్టం చూపిస్తుండేది. దీనిని బట్టి గంటలను తెలుసుకొనేవారు. ఆ గిన్నె యీ విధంగా యేర్పాటుచేయబడియుండెను.

క్రీస్తు పూర్వము 1400 సం॥ నాటి యీజిప్టియన్ నీళ్ల గడియారమునకు, నేడు మనం జేబులోగాని మణికట్టుమీద గాని యిమిడ్చుకొనే గడియారమునకు మధ్య చాలకాలము దాటినది. గడియారములు మామూలు కావరంచేత, వాటిని చదరుచేయటానికి వుపయోగించినశతాబ్దముల నైపుణ్యము స్ఫురజక్కరుండు. గడియారం గొప్ప శాస్త్రీయపరిశోధనా కాబట్టి, మంచి నమ్మకముగల గడియారమును పెట్టు ఎండ్ – కొనటమే మిక్కిలి లాభకరము.

లేడీ మినియేచర్ ఆల్‌లాంగ్
18 క్యా॥ సాలిడ్ గోల్డు ... రు. 255



మినియేచర్ "ఎఫ్-2"
18 క్యా॥ సాలిడ్ గోల్డు ... రు. 195

రవాణాలు సరిగా లేనందున, ప్రకటించిన రకాలన్ని నప్పటి కాకపోవచ్చును. మా స్టాకులో వున్నంతవరకు ఆర్డర్లను నిర్వహించుచు నర్వయత్నములు చేయబడును.

WEST END WATCH Co
BOMBAY ◆ CALCUTTA

a quick remedy for FILARIA
ARSENO-TYPHOID
ఆర్సినో-టైఫాయిడ్

వివిధ రకముల జ్వరములకు, జ్వరకాలు, చెయ్యి వ్యాధులకు 1928 సంవత్సరంనుంచి జయప్రదముగా వాడుచున్నారు.
CALCUTTA CLINICAL RESEARCH.
6, Chowringhee Road, CALCUTTA.

తామర, గజ్జి, యెగ్జిమా
అన్నిరకముల చర్మవ్యాధులను పోగొట్టుటకు వాడుడు
జెరమ్పు కుట్టీర్
గుడ్డలకు మరకకాదు. కెమిస్టు లందరివద్దను స్టోరులలోను దొరకును.
స్టాకిస్టులు: Purandas Ramchhedas & Sons
General Bazar, Secunderabad (Dn)

అండ్రూస్ కోసం ఎదురుచూడండి!

చరమా పరిస్థితి చక్కబడుచున్న సూచన కనిపిస్తున్నది. ఇక త్వరలోనే అండ్రూస్ లివర్ సాల్ట్ ధారాళంగా లభిస్తుందని ఆశించవచ్చును. మీకు చిరపరిచితమయిన అండ్రూస్ ఆరోగ్యసూత్రాలప్రకారం శాస్త్రీయమైన పద్ధతులలో తయారుచేయబడినది.

దడుచేసి మీరు కొంతవరకు ఓపికపట్టి వుండాలి. అప్పుడు మీ ఓర్పుకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. అంతఃపరిశుభ్రత చేకూర్చడానికి అండ్రూస్ ప్రఖ్యాతిగాంచినది.

ఒకరోజు మీరు మళ్లీ అండ్రూస్ సేవించి మేలుపొందగలరు. కనక అండ్రూస్‌కై ఎదురుచూడండి:



అంతః పరిశుభ్రతకు
ANDREWS
అండ్రూస్
మీరు ప్రతి ఉదయం వాడవలసినది
అంతః పరిశుభ్రతయే ఆ